ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :121 బుధవారం ఫిబ్రవరి 25 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## నీట్ ఒత్తిడి... తండ్రిని హత్య చేసిన కుమారుడు

- లఖ్‌నవూలో దారుణం వెలుగులోకి
- డ్రమ్‌లో మొండెం దాచిపెట్టిన నిందితుడు
- ఒత్తిడే కారణమని అంగీకారం






లఖ్‌నవూ, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): నీట్ పరీక్షకు సిద్ధం కావాలని పదేపదే ఒత్తిడి చేయడంతో ఓ యువకుడు తన తండ్రినే అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన ఉత్తర్ ప్రదేశ్‌లో సంచలనం సృష్టించింది. హత్య అనంతరం మృతదేహాన్ని ముక్కలుగా నరికి కొంత భాగాన్ని బయట పడేసి, మొండెంను ఇంట్లోని డ్రమ్‌లో దాచిపెట్టడం కేసును మరింత భయానకంగా మార్చింది. కుటుంబ సభ్యులు మిస్సింగ్ ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.మృతుడిని లఖ్‌నవూకు చెందిన మన్వేంద్ర సింగ్ (49)గా పోలీసులు గుర్తించారు. ఆయన పాథాలజీ ల్యాబ్ నిర్వహించడంతో పాటు మద్యం వ్యాపారం కూడా చేస్తుండేవారు. భార్య మరణించగా కుమారుడు అక్షత్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజా (19), కుమార్తె సాక్షితో కలిసి నివసించేవారు. ఫిబ్రవరి 20 నుంచి తండ్రి కనిపించడంలేదంటూ అక్షత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఫిబ్రవరి 23 సాయంత్రం ఇంటి నుంచి దుర్వాసన వస్తోందని పొరుగువారు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఇంటిని తనిఖీ చేయగా డ్రమ్‌లో శరీర భాగం కనిపించింది. పోలీసుల విచారణలో అక్షత్ నేరాన్ని అంగీకరించాడు. నీట్ పరీక్షకు సిద్ధం కావాలని తండ్రి తరచూ ఒత్తిడి చేయడం, తాను డాక్టర్ కావాలని ఆసక్తి చూపకపోవడం వల్లే వాగ్వాదం జరిగిందని తెలిపాడు. ఫిబ్రవరి 20 తెల్లవారుజామున జరిగిన ఘర్షణలో తండ్రిపై రైఫిల్‌తో కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని రంపంతో కోసి రెండు చేతులను వేరు చేసి ప్లాస్టిక్ కవర్లలో చుట్టి కారులో తీసుకెళ్లి సదరౌనా ప్రాంతంలో పడేశాడు. మిగిలిన భాగాన్ని ఇంటి గ్రౌండ్ ఫ్లోర్‌లోని డ్రమ్‌లో దాచినట్లు విచారణలో తేలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అక్షత్‌ను అరెస్ట్ చేశారు. శరీర భాగాలను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పంపించారు. ఘటన సమయంలో సోదరి సాక్షి ఎక్కడ ఉన్నదన్న అంశంపై కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు. కుటుంబ కలహాలు, ఒత్తిడి వంటి అంశాలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది.



## నెయ్యి కుంభకోణం దేవుడికే చేసిన అపచారం
## సీఎం చంద్రబాబు



- టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్రకు బీజం
- రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని ఆరోపణ
- సిట్ నివేదికలో సంచలన అంశాలు ఉన్నాయని వెల్లడి

అమరావతి, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ప్రభుత్వ హయాంలో నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. శాసనసభలో మాట్లాడుతూ ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని పేర్కొన్నారు. ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదికలో ఆధారాలతో కూడిన సంచలన విషయాలు ఉన్నాయని తెలిపారు. శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకర రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ కుంభకోణానికి

2

## లడ్డూ నెయ్యి వ్యవహారంపై పవన్ స్పష్టీకరణ

- గత ప్రభుత్వ అధినేతను నిందించలేదని వివరణ
- టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని వ్యాఖ్య
- హిందూ ధర్మంపై దాడిగా అభివర్ణన




అమరావతి, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ ఆరోపించలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. దోషులను వెనకేసుకురావడం కాకుండా చట్టపరమైన విచారణకు అందరూ సహకరించాలని సూచించారు. సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదికలో లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్ మరియు ప్రమాదకర రసాయనాలతో తయారు చేశారని తేల్చినట్లు పవన్ వెల్లడించారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితో తయారయ్యాయని, దీని వల్ల కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఇదే నెయ్యితో తయారయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో టెండర్ నిబంధనలను సడలించి తమకు అనుకూల సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. నెయ్యి సరఫరా సంస్థలకు ఉండాల్సిన వార్షిక టర్నోవర్ పరిమితిని తగ్గించడం, అనుభవ నిబంధనలను సడలించడం వంటి మార్పులు ప్రణాళికాబద్ధంగా జరిగాయని తెలిపారు. కనీస అర్హతలు లేని సంస్థలకు కాంట్రాక్టులు ఇవ్వడం వెనుక కుట్ర ఉందని ప్రత్యేక దర్యాప్తు బృందం చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు వివరించారు. ఈ ఘటనను కేవలం కల్తీ వ్యవహారంగా కాకుండా హిందూ ధర్మంపై జరిగిన దాడిగా అభివర్ణించిన పవన్, ఇలాంటి సందర్భాల్లో పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష తప్పదని, చట్టం తన పని తాను చేసుకుంటుందని స్పష్టం చేశారు.

## అంబర్‌పేటలో విషాదం...

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
- ఆర్థిక ఇబ్బందులే కారణమా? పోలీసుల అనుమానం
- తల్లిదండ్రులతో పాటు కుమారుడు ఆత్మహత్య
- ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్ అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంబర్‌పేట బాపునగర్ కాకతీయ వీధిలో నివసిస్తున్న రామ్‌రాజ్ (55), ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)లు సోమవారం అర్ధరాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. దంపతులకు ఇటీవలే కుమార్తె వివాహం జరిగినట్లు సమాచారం. రామ్‌రాజ్ గతంలో వ్యాపారం నిర్వహించేవారని, ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనకు ముందు ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు బాండ్ పేపర్‌పై రాసి శశాంక్ తన స్నేహితుడికి సందేశం పంపినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. అయితే ఈ అంశాన్ని పోలీసులు అధికారికంగా నిర్ధారించలేదు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక సమస్యలే కారణమా, లేక మరే ఇతర అంశాలున్నాయా అన్న దానిపై లోతుగా విచారణ కొనసాగుతోంది. కుటుంబ సభ్యులు, పరిచయస్తుల వాంగ్మూలాలు సేకరిస్తున్నారు.

## 'నగ్న రాజకీయాలు' వ్యాఖ్యపై రాహుల్ ఘాటు ప్రతిస్పందన

- యూత్ కాంగ్రెస్ అర్ధనగ్న నిరసనలపై ప్రధాని వ్యాఖ్య
- అసలైన సిగ్గుచేటు ఏమిటో చెప్పిన రాహుల్
- ట్రేడ్ ఒప్పందం, ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై ఆరోపణలు

2



## వ్యవసాయ వర్సిటీ ప్రొఫెసర్లకు హైకోర్టు ఊరట

- పదవీ విరమణ వయసు పెంపుపై ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక
- అధికరణ 14కు విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్య
- తదుపరి ఉత్తర్వుల వరకు సర్వీసులో

2



# నెయ్యి కుంభకోణం దేవుడికే చేసిన అపచారం సీఎం చంద్రబాబు

మెదటి పేజీ తరువాయి బీజం టెండర్ నిబంధనల మార్పుతోనే పడిందని సీఎం వివరించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే నిబంధనను తొలగించడం, అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించడం, వార్షిక టర్నోవర్ పరిమితిని రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించడం వంటి మార్పులు ప్రణాళికాబద్ధంగా జరిగాయని అన్నారు. సాంకేతిక పరిశీలనలు, ఫీల్డ్ తనిఖీలకు మినహాయింపు ఇవ్వడంతో అర్హతలేని సంస్థలకు కాంట్రాక్టులు దక్కాయని ఆరోపించారు. సిట్ నివేదిక ప్రకారం సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, రిఫైన్డ్ పామాయిల్ మరియు ఇతర నూనెలను బేస్‌గా వాడి తయారు చేశారని తెలిపారు. రంగు, వాసన కోసం వివిధ రసాయనాలు కలిపారని, 2024లో వచ్చిన నివేదికలో జంతువుల కొవ్వు అవశేషాలు ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో భారీ లంచాలు జరిగాయని కూడా ఆయన ఆరోపించారు. అప్పటి బాధ్యుల ఖాతాల్లో కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు సిట్ గుర్తించిందని తెలిపారు. నకిలీ ల్యాబ్ నివేదికలు, ఫేక్ ఇన్వాయిస్‌లు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు



చెప్పారు. నేరపూరిత కుట్ర, ఆహార కల్తీ, మోసం, మత మనోభావాలను దెబ్బతీయడం, అవినీతి నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు సభకు వివరించారు. చట్టం ప్రకారం దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

# వ్యవసాయ వర్సిటీ ప్రొఫెసర్లకు హైకోర్టు ఊరట

మెదటి పేజీ తరువాయి అమరావతి, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి) ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. తమ పదవీ విరమణ వయసును 62 నుంచి 65 ఏళ్లకు పెంచకపోవడాన్ని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రొఫెసర్లకు వయోపరిమితి పెంచి, వ్యవసాయ శాఖ పరిధిలోని వారికి పెంచకపోవడం వివక్ష చూపడమేనని, ఇది రాజ్యాంగంలోని అధికరణ 14కు విరుద్ధమని స్పష్టం చేసింది. జస్టిస్ బట్టు దేవానంద్ నేతృత్వంలోని ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం, ఏపీ ఫిషరీస్ విశ్వవిద్యాలయాల పరిధిలో పదవీ విరమణ చేయనున్న పిటిషనర్లను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సర్వీసులోనే కొనసాగించాలని ఆదేశించింది. అలాగే ఫిబ్రవరి 15న వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆదేశాలను సస్పెండ్ చేసింది.గతంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలో యూజీసీ స్కేల్స్ పొందుతున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును ప్రభుత్వం 62 నుంచి 65 ఏళ్లకు పెంచింది. అయితే అదే ప్రయోజనాన్ని వ్యవసాయ శాఖ పరిధిలోని విశ్వవిద్యాలయాలకు వర్తింపజేయక పోవడంతో ప్రొఫెసర్లు కోర్టును ఆశ్రయించారు. సింగిల్ జడ్జి ముందు ఇది ప్రభుత్వ విధాన నిర్ణయమని పేర్కొనగా, అనంతరం డివిజన్ బెంచ్ ముందు పునర్విచారణ జరిగింది. విచారణలో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంపిటెంట్ అథారిటీ నిర్ణయం మేరకే ప్రతిపాదనలను తిరస్కరించినట్లు తెలిపారు.



దీనిపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా వివరించలేదని ప్రశ్నించింది. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు సమర్థిస్తోందని నిలదీసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# ‘నగ్న రాజకీయాలు’ వ్యాఖ్యపై రాహుల్ ఘాటు ప్రతిస్పందన

మెదటి పేజీ తరువాయి న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా యూత్ కాంగ్రెస్ చేపట్టిన అర్ధనగ్న నిరసనలను ప్రధాని నరేంద్ర మోదీ ‘నగ్న రాజకీయాలు’గా విమర్శించగా, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు హక్కు అని, వాటిని అవమానించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. “అహింసతో కూడిన నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులు. మా కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటు అంటున్నారు. కానీ, సెక్స్ అఫెండర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మీ పేరు, మీ స్నేహితుడి పేరు, మీ కేంద్ర మంత్రి పేరు బయటపడటం కంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా?” అంటూ రాహుల్ ప్రధాని మోదీని నిలదీశారు. దీనిపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం ద్వారా దేశ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ, అదే దేశానికి అవమానమని విమర్శించారు. గాంధీజీ, భగత్ సింగ్ చూపిన పోరాట మార్గాన్ని అనుసరిస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ప్రశ్నించారు. నిరసనలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులను వేధించడం తగదని పేర్కొన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేరు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ రాహుల్ స్పందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన హక్కును అవమానించవద్దని, విమర్శలను వ్యక్తిగత దూషణలుగా మలచవద్దని ఆయన హితవు పలికారు.

# మార్-ఎ-లాగో ఘటనపై ట్రంప్ తొలి స్పందన

**- తుపాకీతో చొరబడిన ఆగంతుకుడిపై కాల్పులు**
**- “నేను ఎంతకాలం ఉంటానో తెలియదు” అంటూ ట్రంప్ వ్యాఖ్య**
**- గత హత్యాయత్నాలను ప్రస్తావించిన అధ్యక్షుడు**



వాషింగ్టన్, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): మార్-ఎ-లాగో రిసార్ట్‌లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా ఘటనపై కొంత ఆందోళన, మరికొంత వ్యంగ్యంతో ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, “నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా?” అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పులు ఉంటాయని, అబ్రహం లింకన్, జాన్ కెన్నడీ వంటి ప్రభావశీల అధ్యక్షులను లక్ష్యంగా చేసుకున్న ఘటనలను గుర్తుచేశారు. “బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో” అంటూ చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున సుమారు 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధన క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా సిబ్బంది హెచ్చరించినప్పటికీ అతడు లొంగకపోవడంతో సీక్రెట్ సర్వీస్ కాల్పులు జరిపింది. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నట్లు సమాచారం. గతంలో కూడా ట్రంప్‌పై హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో మృతి చెందిన యువకుడు ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు అతని సందేశాల ద్వారా బయటపడినట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతో

# యువ ఆపద మిత్రులకు హైడ్రాలో అవకాశాలు

**-ప్రకృతి వైపరీత్యాల్లో సేవల వినియోగానికి హామీ**
**-శిక్షణ పూర్తిచేసుకున్న 105 మంది వాలంటీర్లకు ధ్రువపత్రాలు**
**-పర్యావరణ హిత నగర నిర్మాణంలో భాగస్వామ్యం కోరిన కమిషనర్**




హైదరాబాద్, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): ప్రకృతి వైపరీత్యాల సమయంలో యువ ఆపద మిత్రుల సేవలను వినియోగించుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. హైడ్రా విపత్తు స్పందన దళంలో నియామకాల సమయంలో కూడా వీరికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. “యువ ఆపద మిత్ర” పథకం కింద హైడ్రాలో శిక్షణ పూర్తిచేసుకున్న వాలంటీర్లకు ధ్రువపత్రాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన 105 మంది యువ వాలంటీర్లు ఫతుల్‌గూడలో వారం రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందారు. ఫిబ్రవరి 18 నుంచి 24 వరకు నిర్వహించిన శిక్షణలో విపత్తుల సమయంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, సహాయక బృందాలతో ఎలా సమన్వయం చేయాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రమాద సమయంలో స్థానికంగా స్పందించే తొలి వ్యక్తులుగా సేవలందించాల్సిన బాధ్యత యువ ఆపద మిత్రులదేనని కమిషనర్ పేర్కొన్నారు. శిక్షణ పొందిన ప్రతి వాలంటీరు తమ ప్రాంతంలో మరో పది మందిని సిద్ధం చేసి స్థానిక ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో హైడ్రాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హైడ్రా చేపడుతున్న చర్యలు కేవలం అత్యవసర సేవలకే పరిమితం కాకుండా, పర్యావరణ హిత నగర నిర్మాణ దిశగా సాగుతున్నాయని తెలిపారు.చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు వరదలు లేని నగర నిర్మాణం లక్ష్యంగా హైడ్రా పనిచేస్తోందని కమిషనర్ చెప్పారు. శిక్షణ జీవితాంతం ఉపయోగపడేలా ఉండాలని, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని యువతను ప్రోత్సహించారు. హైడ్రా అదనపు కమిషనర్ ఆర్ సుదర్శన్, అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, ఆర్ ఎఫ్ వో జయప్రకాశ్, విభాగాధికారి యజ్ఞనారాయణ, ఇన్స్పెక్టర్ శంషుద్దీన్, ఏడీఎఫ్‌వో మోహనరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువ ఆపద మిత్రులుగా హైడ్రాకు అండగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని వాలంటీర్లు తెలిపారు.

# డీకే శివకుమార్‌ను ఆహ్వానించిన భట్టి విక్రమార్క

**-బెంగళూరులో మర్యాదపూర్వక భేటీ**
**-కుమారుడి వివాహానికి ఆహ్వానం**
**-హైదరాబాద్‌లో వచ్చే నెల 5న వేడుక**



బెంగళూరు//హైదరాబాద్, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈరోజు బెంగళూరులో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇరువురు నాయకులు పరస్పరాభివాదాలు మార్చుకుని ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. వచ్చే నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు. ఈ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను డీకే శివకుమార్‌కు అందజేశారు. ఇది స్నేహపూర్వక భేటీగా జరిగినట్లు సమాచారం. వివాహ వేడుకకు తప్పకుండా హాజరవుతానని డీకే శివకుమార్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇరువురు నాయకుల మధ్య సౌహార్ద వాతావరణంలో సమావేశం ముగిసింది. హైదరాబాద్‌లో జరగనున్న ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. భట్టి విక్రమార్క కుటుంబంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది

# నియోజకవర్గ సమస్యలపై ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

**-శాసనసభ విరామ సమయంలో భేటీ**
**-నాలుగు నియోజకవర్గాల అభ్యర్థనలు**
**-సహకారం అందిస్తానని హామీ**





అమరావతి, ఫిబ్రవరి 24 (మనప్రజాప్రతినిధి): శాసనసభ సమావేశాల విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను పలువురు ఎమ్మెల్యేలు కలిసి తమ నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం అవసరమైన అంశాలపై దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సంబంధించిన ప్రాధాన్య అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, వెంకటగిరి ఎమ్మెల్యే కోరుగొండ్ల రామకృష్ణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మండపేట ఎమ్మెల్యే వి. జోగేశ్వరరావు ఉప ముఖ్యమంత్రిని కలిసి తమ ప్రాంతాల్లోని అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. నియోజకవర్గాల వారీగా ప్రాధాన్య సమస్యలను వివరించారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తులను శ్రద్ధగా విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వాటిని సమగ్రంగా పరిశీలిస్తానని తెలిపారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.నాలుగు నియోజకవర్గాల అభివృద్ధి అంశాలను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు

# సర్పంచుల ఫోరంఅధ్యక్షుడిగ కృష్ణ నాయక్ ఎన్నికయ్యారు



హుస్నాబాద్ ఫిబ్రవరి//మనప్రజాప్రతినిధి.24: అక్కన్నపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఈరోజు అక్కన్నపేట మండల కేంద్రంలో భూక్య కృష్ణ నాయక్ మై తండా గ్రామపంచాయతీ గారిని ఎన్నుకోవడం జరిగినది . గోవర్ధనగిరి సర్పంచ్ పెంద్యాల రమ గారిని ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగినది. ప్రధాన కార్యదర్శిగా రేగొండ సర్పంచ్ ఓనష్ గారిని. ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో అంతక పేట సర్పంచ్ సృజన్ కుమార్ గారు. కపూర్ నాయక్ తండ సర్పంచ్ మణమ్మ కనుక నాయక్ గారు. కట్కూరు సర్పంచి బాలరాజు గారు కేశనాయక్ తండా సర్పంచ్ సులోచన దేవన్ నాయక్ గారు రేగొండ సర్పంచ్ ఒనష్ గారు జనగామ సర్పంచ్ ఈశ్వర్ మల్చేరు తండ సర్పంచ్ మహేందర్ నాయక్ గారు పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్ లందరికీ ఆరోగ్యం మరియు జీవిత బీమా సౌకర్యాలని కల్పించే రకంగా సర్పంచుల సర్పంచ్ల హక్కులకై పోరాడుతానని ఏ సర్పంచ్కి ఆపద వచ్చినా కష్టం వచ్చినా ముందుంటానని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కొట్లాడి నిధులను తెప్పిస్తానని తెలియజేయడం జరిగినది.


మన ప్రజాప్రతినిధి దినపత్రిక
బుధవారం ఫిబ్రవరి 25 2026


# కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ దుర్మార్గానికి పాల్పడుతుంది



హుస్నాబాద్ ఫిబ్రవరి//మనప్రజాప్ర//తిని. 24:రైతులను నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తుందిగత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తిగౌరవెల్లి ప్రాజెక్టు మీద రాజకీయ డ్రామాలు ఆపి పనులు పూర్తి చేయండి బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి ,స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తూ రైతులను నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. హుస్నాబాద్ లో మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసిఎన్నికల్లో గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డం పెట్టుకొని రాజకీయ దుర్మార్గానికి పాల్పడి రైతులను గ్రామీణ ప్రాంత ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును రాజకీయంగా వాడుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని, గత రెండున్నర సంవత్సరాల కాలంలో పొన్నం ప్రభాకర్ సాధించిన అభివృద్ధి, చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిగా గత బిఆర్ఎస్ ప్రభుత్వమే 90 శాతం పనులను పూర్తి చేసిందని ప్రస్తుతం ప్రాజెక్టు కింద కాలవల పనులను భూసేకరణ చేయడానికి కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని రైతు భరోసా మున్సిపల్ ఎన్నికలు కాగానే ఇస్తానన్న ప్రభుత్వం మాట తప్పిందని, ఇలా అనేక సార్లు రైతులను మోసం చేసుడు తప్ప చేసిందేమీ లేదని ఇప్పటికైనా ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు పాకాల శ్యాంసుందర్ గౌడ్గోపగోని అరవింద్ గౌడ్, యాస శ్రీనివాస్, పోతారం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# 70 అడుగులు ఎక్కడ సార్


మనప్రజాప్రతినిధి//నరుబుజ్జి:నరుబుజ్జిలి మండలం లో జరుగుతున్న రోడ్డు వెడల్పు లో భారీ అక్రమాలు. 35మార్కింగ్ తీసింది 30అడుగులు మాత్రమే వేస్తున్రు అందరికి ఒకలాగా ఇక్కడ ఒక లాగా వేయడం వల్ల జనాలు అపోగాలు పడుతున్న దీని సంబంధించిన అధికారులు స్పందన లేదు దీనివల్ల సరుబుజ్జిలి మండలం నాలుగు రోడ్ల జంక్షన్ రోడ్డు వెడల్పులో అవకతవకులు జరిగిన దానికి సంబంధించిన అధికారులు పట్టించు కోవడం లేదు ఇష్టారాజ్యంగా పనులు సరుబుజ్జి మండలంలో రహదారి పై నాలుగు రోడ్డుజంక్షన్ గల రోడ్డులో నిధులతో సైడ్ కాలువలు నిర్మిస్తున్నారు. ఆ రోడ్డంతా ఒకే ఒకే కొలతతో రెండు పక్కల కాల్వలు నిర్మించేందుకు తవ్వకాలు జరిపారు. ఒకపక్క కాలువను నిర్మించేశారు. మరో పక్క మాత్రం సుమారు 70 అడుగుల మేర నాలుగు ఫీట్లు బయటికి జరిపి, రోడ్డుని ఆక్రమించి కాలువను నిర్మిస్తున్నారు. మరొకవైపు 70 అడుగులు ఉండవలసిపోయి 65 అడుగుల ఉండడం ఉండడంవల్ల ఒక వ్యాపారి ఇంటికి అనుకూలంగా కాలువను వంకర టింకరగా మలిచి కడుతున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. రోడ్డును కాల్వ ఆక్రమించడంతో రోడ్డు వెడల్పు తగ్గి, వాహనాల రాకపోగాలకు ఇబ్బంది అవుతుందని, ఎప్పుడైనా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా, అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా తిరిగే పరిస్థితి లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత కార కొద్ది రోజులు స్థానికులు ఆర్ అండ్ బి జేఏకి ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం లేదని, కాలువకు అడ్డంగా నాలుగు అడుగుల మేరకు ఉన్న అక్రమ నిర్మాణాన్ని కూల్చడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఫిర్యాదు పై ఆర్ అండ్ బి అధికారి వెంటనే స్పందించి తమ ముందే ఇంజనీరింగ్ డీఈ కు కాలువలు వంకర టింకరగా ఉండకుండా, రోడ్డుకు ఇరు పక్కల ఒకేలా ఉండేలా చర్యలు చేపట్టాలని తమ ముందే ఆదేశించారని, అయినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు అక్రమ కాలువ నిర్మాణానికి అండగా నిలుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే కాలువ తొలగించాలి జంక్షన్లో నాలుగు సైడ్లు 70 అడుగులు ఎలా ఉన్నాయో ఇక్కడ కూడా అలా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు లేని పక్షంలో అక్కడున్న ఆంజనేయ గుడి తీసేది లేదని జనాలు గుసగుసలు వినబడుతున్నాయి

# ప్రధానమంత్రి క్రీడ మహోత్సవాలను విజయవంతం చేయండి



హుస్నాబాద్ ఫిబ్రవరి మనప్రజాప్రతినిధి. 24: హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున ప్రధానమంత్రి క్రీడా మహోత్సవ సన్నహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పీఎం క్రీడా మహోత్సవ కోఆర్డినేటర్ దురిశెట్టి సంపత్, మాచర్ల కుమారస్వామి, బొమ్మగాని సతీష్ గా హాజరయ్యారు సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వారి తెలిపారు ఈ కార్యక్రమంలో క్రీడా నైపుణ్యం గల క్రీడాకారులు ప్రతి ఒక్కరూ పాల్గొని వారిలో ప్రతిభను మేరుగుపరచుకోవాలని వారు తెలిపారుకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటి నరేష్ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, మంతుర్తి శ్రీకాంత్ , జాలిగాం రమేష్, శ్రీరామోజు శ్రీనివాస్, పోలోజు సంతోష్,దంచనల శ్రీనివాస్,భూక్యా సంపత్, బొల్లి శ్రీనివాస్ , సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ,రాయికుంట చందు, భూశంకర్, సాయికిరణ్, బొలిశెట్టి సురేష్ ,ఎర్రవల్లి ప్రశాంత్, మోహన్ నాయక్ బుధర్తి మహేష్, తదితరులు పాల్గొన్నారు

# జాగ్రత్తగా విద్య విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించండి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :నాణ్యమైన డేటాను రాష్ట్రానికి అందించండి- జిల్లా విద్యాశాఖ అధికారిలి చైతన్య జైని తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణలి పరిశోధనా మండలిలి రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషనల్‌లి లిటరసీ మరియు న్యూమరసిపైలి 33 జిల్లాలలో ఒక శాంపుల్ సర్వేను రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నది. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు 1 నుండి 5వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించాలని కలెక్టర్ గారు ఆదేశించారు. దీనికిగాను ఏడు మంది రిసోర్స్ పర్సన్ లు హైదరాబాదులో శిక్షణ పొందారు వారు 23 మరియు 24 తేదీలలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఎంపిక చేసిన 194 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోర్సు డైరెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మాట్లాడుతూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, విద్యార్థులతో వారి స్థాయిలోనే మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా టాస్క్ షీట్లను చూపిస్తూ ఎప్పటికప్పుడు వచ్చేటువంటి ట్యాంజేరిన్ అనే యాప్ లో నమోదు చేయాలని తద్వారా జిల్లా మరియు రాష్ట్రానికి నాణ్యమైన డేటా అందుతుంది అని పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారిలి పెసర ప్రభాకర్ రెడ్డి,సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి నిహిత్ రిసోర్స్ పర్సన లు శ్రవణ్ కుమార్, నాగిరెడ్డి, శేషు, సుస్మిత, ఏసుబాబు, స్వాతి, మరియు 134 మంది జిల్లా శిక్షణ సంస్థ విద్యార్థులు మరియు 60 మంది నాలుగు (సెంట్ లారెన్స్, అనిబిసెంట్, ట్రినిటీ మరియు బ్రౌన్స్ )కళాశాలకు చెందిన బిఈడి విద్యార్థులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతులకు...
# ఎకరానికి రూ.50 వేల పరిహారం ఇవ్వాలి మంకిడి స్వామి



(మన ప్రజాప్రతినిధి ఫిబ్రవరి 24):రాయపోల్ మండలంలో నిన్న కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రాయపోల్ మండల బీజేపీ అధ్యక్షుడు మంకిడి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంట బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. గతంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు అన్ని ప్రాంతాల్లో సమానంగా నష్టపరిహారం అందలేదని, కొన్నిచోట్ల మాత్రమే పరిహారం ఇవ్వడం బాధాకరమని పేర్కొన్నారు.ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించి, ప్రతి ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతులను ఆదుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నీల స్వామి, నాయకులు సింగారమైన స్వామి, ఎక్కాల మల్లేశం, నామసాని స్వామి, కొంగరి స్వామి, కరుణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ హైస్కూల్ విద్యార్థుల కు ఎగ్జామ్ పాడ్స్ ఇచ్చిన
## మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 24: చేగుంట మండలం చందాయపేట గ్రామంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 85 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ ఇవ్వడం జరిగింది,తాను మాట్లాడుతూ తన గ్రామంలో ప్రతిసారి హై స్కూల్లో ఎగ్జామ్స్ పాడ్స్ అందజేయడం జరుగుతుంది అని, ఈ సంవత్సరం పదవ తరగతి లో 550 మార్కులు పైన వచ్చిన వాళ్లకు 2000 రూపాయలు బహుమతిగా ఇస్తాను అనిఅన్నారు, ప్రకటించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ సార్.విట్టల్ రెడ్డి. నర్సింలు. దామోదర్. గిరిధర్. శ్రీనివాస్. శంకర్. సలీం.రాములు. స్వప్న. సౌజన్య.వీణ. సంతోషిమాత. లక్ష్మణ్. బంగారయ్య తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఏఈఓ సాత్విక



(మన ప్రజాప్రతినిధి ఫిబ్రవరి 24):రాయపోల్ మండలం చిన్న మాసన్‌పల్లి గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా మొక్కజొన్న మరియు పొద్దుతిరుగుడు పంటలకు భారీ నష్టం వాటిల్లింది. నాలుగు నెలలుగా కష్టపడి సాగు చేసిన పంటలు నేలమట్టం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎరువులు, నీటి కొరత మధ్య ఎంతో శ్రమించి పంటలను కాపాడుకున్నప్పటికీ ఒక్కసారిగా వచ్చిన వర్షాలు, గాలులు పంటలను దెబ్బతీశాయని రైతులు తెలిపారు.పంటలకు సరిపడ యూరియా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూడా రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో రాయపోల్ మండల వ్యవసాయ శాఖకు చెందిన ఏఈఓ సాత్విక, గ్రామ సర్పంచ్ రేకుల నరసింహారెడ్డితో కలిసి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల నుంచి పంటల విస్తీర్ణం, సాగు పరిస్థితులు తదితర వివరాలను సేకరించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రేకుల రాంరెడ్డి, ముత్యం రెడ్డి, ఆవుల కొండల్ రెడ్డి, నర్సారెడ్డి, లక్ష్మారెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ చిందం సబిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 24,:నార్సింగి మండల వల్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎంపీపీ చిందం సబిత భర్త రవీందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖాన్ని పంచుకున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ఎల్లమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 24 ఫిబ్రవరి :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎస్సై సిరిసిల్ల అశోక్ గ్రామ సర్పంచ్ మామిడి రాజు లు మంగళవారం సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కుల సంఘాల దేవాలయాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇల్లంతకుంట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గౌడ కులస్తులకు తెలుపగానే వెంటనే స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు ముత్యం ప్రశాంత్ అతని సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు విరాళంగా అందించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ముత్యం మల్లయ్య కొడుకు ముత్యం ప్రశాంత్ అతని సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మెచ్చుకోదగ్గ విషయమని పేర్కొన్నారు. మిగతా కుల సంఘాల వారు కూడా ఇదే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దాతలు ఎవరైతే ముందుకు వస్తారో వారికి గ్రామపంచాయతీలో సముచిత స్థానం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ మాజీ అధ్యక్షులు అంతటి బాలయ్య రాజయ్య బండారి సత్తయ్య, మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్, ముంజ భాస్కర్ బండారి శ్రీనివాస్ వార్డు సభ్యులు అంతటి శ్రీకాంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల వల్ల నష్టపోయిన రైతు పంటను పరిశీలించిన ఏఈఓ సంతోష్



(మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 24):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగారాజపల్లి గ్రామానికి చెందిన రైతు మరికంటి కనకయ్య వేసిన పొద్దిరుగుడు పంట నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా నేలకొరిగింది. ఈ సందర్భంగా పంట నష్టాన్ని పరిశీలించేందుకు దౌల్తాబాద్ దొమ్మాట క్లస్టర్ ఏఈఓ సంతోష్ పంట పొలాన్ని సందర్శించారు.రైతు నుంచి జరిగిన నష్టం గురించి వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రభుత్వం తరఫున లభించే సహాయాన్ని తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా కల్పించారు. పంట నష్టంపై సంబంధిత అధికారులకు నివేదిక పంపించి రైతుకు సహాయం అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.గ్రామంలో అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని అధికారులు పేర్కొన్నారు

# రజకులపై దాడి అమానుషం
## జిల్లా ఉపాధ్యక్షులుదొంతి గోపాల్ రజక



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మరణించడం అమానుషం అని దాడిని జిల్లా రజక సంఘం ఖండిస్తుంది అని జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు దొంతి గోపాల్ రజక చేగుంట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఇటువంటి ఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటుఅని ఘటనకు పాల్పడ్డ వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దాడికి కారణమైన నిందితులను తప్పించేందుకు నామమాత్రపు కేసులు పెట్టి రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారునిపసి పాప మృతికి కారణమైన వారి పై బిఎన్ఎస్ 316, బిఎన్ఎస్ 316(3), జువెనైల్ జస్టిస్ యాక్ట్ 75 ప్రకారం కేసులు పెట్టి,నిందితుల పై చర్యలు తీసుకోవాలి అని కులవివక్షతో రజక కుటుంబం పై దాడి చేసి పసి బిడ్డ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి
## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
## 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల పంపిణీ



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల, లైసెన్సుడు సర్వేయర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో సోమవారం 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకొని, పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జిల్లాకు చెందిన 66 మంది సర్వేయర్లకు లైసెన్సులు గతంలో అందజేసిందని గుర్తు చేశారు. గత ఏడాది జిల్లాకు చెందిన సివిల్ విభాగంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 50 రోజుల పాటు శిక్షణ ప్రభుత్వం అందించిందని, వారిలో శిక్షణ పూర్తి చేసుకొని పరీక్షలో పాస్ అయిన 25 మందికి లైసెన్స్ పత్రాలను అందించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ పొందిన వారు అందరూ వారికి కేటాయించిన మండలాల్లో అందుబాటులో ఉండాలని, ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, నటరాజ్ సిబ్బంది ఉన్నారు

# పంటలపరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరణ

**గ్రామీణ వ్యవసాయ పరిస్థితులపై సమగ్ర అధ్యయనం--బీజేఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులగ్రామీణభాగస్వామ్య మూల్యాంకనకార్యక్రమంవిజయవంతం**

**-రైతులసమస్యలు,వనరులు,పంటలపరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరణ**



మనప్రజాప్రతినిధి//సిద్ధిపేటనియోజకవర్గం.ఫిబ్రవరి:సిద్ధిపేట జిల్లా తొర్నాల గ్రామంలో బిజెఆర్ అగ్రికల్చరల్ కాలేజీ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కార్యానుభవం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య మూల్యాంకన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ పరిస్థితులపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.విద్యార్థులు గ్రామ రైతులతో మమేకమై వారి సాగు విధానాలు, వనరులు, అవసరాలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపైసమగ్ర సమాచారం సేకరించారు.గ్రామ పటం, వనరుల పటం, పంటల నిష్పత్తి పట్టిక, వ్యవసాయ కాలచక్రం,ప్రమాణ క్రమపద్ధతి, చపాతీ పటం, పంటల కాలపట్టిక, సమస్యల వృక్షం వంటి పద్ధతుల ద్వారా వ్యవసాయ పరిస్థితులను విశ్లేషించారు.రైతులు పురుగుమందుల అధిక వినియోగం, నీటి వనరుల కొరత, మార్కెటింగ్ సమస్యలు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు వంటి అంశాలను వెల్లడించారు. ఈ అధ్యయనం ద్వారా రైతులకు శాస్త్రీయ సలహాలు అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు డా. పల్లవి, డా. తబస్సుం ఫాతిమా, వ్యవసాయ విస్తరణాధికారి గీతా, ఒగ్గు రాంబాబు,ఒగ్గు బాలకిషన్ వాసూరి ప్రవీణ్, శతరాసి నవీన్, శనిగరం మల్లయ్య, నిమ్మ చంద్రశేఖర్ రెడ్డి, రాంరెడ్డి గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు...



జలుమూరు:(మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక):జలుమూరు మండలం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కావడంతో గంట ముందుగానే 8 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రం చేరుకున్నారు పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను 8:30 గంటలకు పరీక్షల్లోకి అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలకు అనుమతించలేదు. తనిఖీ చేసి అనంతరం లోపలకి పంపించారు. మొదటి పరీక్ష రావడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు వారి వెంట వచ్చారు.జలుమూరు ప్రభుత్వ కళాశాలలో సోమవారం జరిగిన మొదటి సంవత్సరం పరీక్షకు 302 మంది విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు డుమ్మా కొట్టారు అని ప్రిన్సిపల్ జామి.సారిక తెలియజేశారు.ఈ పరీక్షలకు సీటింగ్ స్క్వాడ్. ధనుంజయ్ రావు, డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఆర్. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై కలెక్టర్‌కు ధర్మాన కృష్ణచైతన్య ఫిర్యాదు



నరసన్నపేట: (మన ప్రజా ప్రతినిధి తెలుగుదినపత్రిక):నరసన్నపేట మండలం లో జరుగుతున్న అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని కోరుతూ వైకాపా యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య సోమవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ను కలిసి విన్నవించారు. కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన, మండలంలోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.అనంతరం గ్రీవెన్స్ హాల్ బయట విలేకరులతో మాట్లా డుతూ.. తామరపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కోట్ల రూపాయల విలువైన స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా, నరసన్నపేట పట్టణం నడిబొడ్డున ఉన్న 'రాతికర్ర' చెరువు సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా మూడు అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో గతంలోనే జాయింట్ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశాం. నియోజకవర్గ స్థాయి నేతలందరం వచ్చి వివరించినా ఆ కట్టడాలను అడ్డుకోవడంలో యంత్రాంగం విఫలమైంది. అందుకే నేరుగా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశాం అని తెలిపారు. వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయిస్తారని ఆశిస్తున్నట్లు కృష్ణచైతన్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, రాష్ట్ర పొందర కూరాకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు గుప్తా, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, సర్పంచ్ ముచ్చ గణేష్,మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, వార్డు సభ్యులు రఘుపాత్రుని బుజ్జి , బంకుపల్లి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రంనాయుడు గారి జయంతి వేడుకలు...
## ఘన నివాళులు అర్పించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు...



నరసన్నపేట: (మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక):నరసన్న పేట పట్టణంలో మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కింజరాపు ఎర్రంనాయుడు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని జట్టు కళాశాల యూనియన్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి, మార్కెట్లో ఉన్న విగ్రహానికి, అలాగే నరసన్నపేట పార్టీ కార్యాలయంలో ఉన్న చిత్రపటానికి నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎర్రంనాయుడు ప్రజా సేవకు ప్రతీక అని కొనియాడారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన తన కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చురుకుదనం, అభివృద్ధిపై ఉన్న దృఢ సంకల్పం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని పేర్కొన్నారు.సామాన్య ప్రజల పక్షాన నిలబడి, రైతుల సమస్యలు, తీరప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో ఎర్రనాయుడు గారి పాత్ర ఎంతో విశిష్టమని నాయకులు గుర్తుచేశారు. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకత్వం ఆయనదని, రాజకీయాల్లో నైతిక విలువలకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.